తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం 07 మే 2025
పేజీలు : 8
Follow :



## ఖమ్మం పట్టణంలో గాలివాన బీభత్సం..

**ఖమ్మం, మే 06 (జనంసాక్షి):** ఖమ్మం పరిధిలోని గాలివాన బీభత్సం సృష్టించింది. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన గాలి వాన బీభత్సం గంటలోనే వినాశాన్ని సృష్టించింది. వివిధ డివిజన్లో గాలివాన బీభత్సానికి రోడ్డుపై చెట్లకొమ్మలు ఒరిగాయి. గాలివానకి కొమ్మలు విరిగి పడ్డాయి. ఈదురుగాలులతో కురిసిన వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. కల్లాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిచిపోగా కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.



## రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

### తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు షానూర్ బాబా

**భువనగిరి టౌన్, మే 6(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశం పెంచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీజేయు కార్యాలయంలో జర్నలిస్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ, ఎలాంటి జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. జర్నలిస్టు లకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజ్యంగ వ్యవస్థ కాపాడుకోవాలి..

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి


వార్తా 3వ పేజీలో

## ఈనెల 10న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చంద్రుగొండ పర్యటన

లాంఛనంగా ఇందిరా జల సౌర వికాస పథకం ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి

రాష్ట్రంలోనే మొట్టమొదటి ఇందిరా జల సౌర వికాస పథకం : ఎమ్మెల్యే జారే

సుమారు 5 వేల మందితో బహిరంగ సభ


వార్తా 3వ పేజీలో

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బాధకరం

### తక్షణమే జెఏసి తో ప్రభుత్వం చర్చలు జరపాలి

### టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ అప్జల్ హసన్

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఉద్యోగులు బోనసులడగట్లేదు, సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమనట్లేదని, మాకు న్యాయంగా రావాల్సిన డిఎలు ప్రకటించాలని, మేము దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములే మా అవసరాలకు మాకు ఇవ్వమని అడుగుతున్నామని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ అప్జల్ హసన్ అన్నారు. 30,35 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసి రిటైరైన ఉద్యోగులకు వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం గత 14 నెలలుగా ఎదురుచూస్తున్నారని, అవి ఈ ఆర్థిక సంవత్సరంలో క్లియర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను ప్రజల సొమ్ము ఆశించే వారీగా చిత్రీకరించటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర నికి ముఖ్యమంత్రి హెూదాలో ఉండి చర్చలు సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప కుటుంబం అంటూనే ఉద్యోగులను బజారున పడేయడం సమంజసం



కాదని పేర్కొన్నారు. అక్టోబర్ 24 న జెఏసి ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి మూడు గంటల పాటు సమస్యలన్నీ ఓపికగా విన్నారని, ఆర్థికేతర అంశాల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీని నియమిస్తామని, ఆర్థిక పరమైన అంశాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని చెప్పారని గుర్తు చేశారు. ఆరు నెలలు గడుస్తున్నా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమే జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జెఏసి ఇచ్చిన 57 డిమాండ్లలో 45 ఆర్థికేతర, స్వల్ప ఆర్థిక భారం కలిగినవే ఉన్నాయని తెలిపారు. ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే కాబినెట్ సబ్ కమిటీ, ముఖ్యమంత్రి జెఏసి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో విశ్వాసం నిలుపుకోవాలని అప్జల్ హాసన్ సూచించారు.

### దోస్త్ అడ్మిషన్స్ నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు

## మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

**జనంసాక్షి మధిర :**
2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సర అడ్మిషన్లు పొందుటకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. %వీ%.రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కళాశాల ప్రత్యేకతలను తెలియ జేస్తూ కళాశాల నందు %జూప్త్ర.ఽ%., నెట్, సెట్ వంటి అర్హతలతో అపార అనుభవం కలిగిన అధ్యాపక బృందం ఉన్నారని తెలిపారు. విశాలమైన ప్రాంగణం, ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణం, ఇండోర్ స్టేడియం, పోటీ పరీక్షలకు అవసరమైన తర్ఫీదు,విశాలమైన తరగతి గదులు, కంప్యూటర్ లాబ్స్, వర్చువల్ క్లాస్ రూమ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, స్కాలర్షిప్ సదుపాయం, ఉచిత బస్ పాస్ సౌకర్యం, లైబ్రరీ సౌకర్యం అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు తప్పనిసరిగా ఎంపిక చేసుకోవాలని కోరారు..ఇంటర్మీడియట్ సెకండియర్ పాస్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు అడ్మిషన్స్ తీసుకొని మీ పిల్లల భవిష్యత్తు కోసమై ఆలోచన చేయాలని, ఈ ప్రాంత విద్యావంతులు, ప్రముఖులు, కళాశాల శ్రేయోభి లాషులు, కళాశాల అడ్మిషన్ల ప్రక్రియలో సహకరించాలని, కళాశాల అడ్మిషన్ల కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అడ్మిషన్లు కోసం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రారెడ్డి 9440257256 దోస్త్ కోఆర్డినేటర్ ఇందిర 919553359879 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

❍విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసం పటిష్టమైన పునాది వేయడమే ఈ సమ్మర్ క్యాంప్ లక్ష్యం

❍విద్యార్థుల శారీరక దృఢత్వం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన

❍మాతృనాయక్,మండల విద్యాధికారి,దేవరకొండ





**దేవరకొండ, మే 06 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సమ్మర్ క్యాంప్ను ఎంఈఓ మాతృ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులపాటు పాఠశాల నందు ఉదయం 8 గంటల నుండి 11:40 వరకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్యాంపులో స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, యోగాలను ఉచితంగా 13 ఏళ్లలోపు బాల బాలికలకు శిక్షణ అందించబడుతుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు ల ద్వారా క్రీడలు,సృజనాత్మక అభ్యాసాలు,శారీరక అభ్యాసాలు,విద్యా అభివృద్ధి,సాంస్కృతిక అభివృద్ధి విద్యార్థులకు పలు రకాల శిక్షణలు అందించబోతున్నారని తెలిపారు. కావున ఇట్టి వేసవి శిక్షణకు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బేరి రెబక, పాఠశాల ఉపాధ్యాయురాలు రమణమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజియా బేగం, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చౌటుప్పల్,మే 6 (జనంసాక్షి):**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలంలోని మసీదుగూడెం ,పెద్దకొండూరు గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మార్కెట్ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు కాటపల్లి నవీన్ గౌడ్, బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎండి గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



**చౌటుప్పల్,మే 6(జనం సాక్షి):**
సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం లక్కారం క్యాంప్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ ,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ ,నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి ,బొంగు జంగయ్యగౌడ్ ,కొయ్యడ సైదులుగౌడ్ ,బాబా షరీఫ, బత్తుల విప్లవ్‌గౌడ్, హన్నుబాయి, కేతరాజు అచ్చయ్య ,పందుల రాజేష్ గౌడ్, ఊదరి నరసింహ, బండమీద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

ఆదివాసి ప్రాంతాల్లో మోహరించిన సైనిక బలగాలను వెనక్కు తీసుకోవాలి

మావోయిస్టు శాంతి చర్చలు జరపాలి



**భువనగిరి టౌన్, మే 6 (జనంసాక్షి)**
ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో బట్టు రామచంద్రయ్య అధ్యక్షులతన రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో జరిగిన పౌర సభ లో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. ఉప్పలయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతం దండకారణ్యంలో లక్షలాది మంది సైనిక బలగాలతో వైమానిక దాడులకు పాల్పడ్డుతూ మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలైన ఆదివాసీ గిరిజనులను పట్టుకోని కాల్చి చంపుతూ నిత్యం రక్తపుటేరులు పారిస్తూ సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలతో పారిశ్రామిక ఒప్పందాలు చేసుకొని ఇక్కడ ఖనిజ సంపదను పెట్టుబడిదారీ దేశాలకు దోచి పెడుతూ ఈ దేశ పౌరులపై యుద్ధాన్ని ప్రకటించి కగార్ పేరుతో హత్యాకాండ కొనసాగిస్తుందనీ మరోవైపు ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ఆదివాసీ హక్కులకోసం ఖనిజ సంపదను కాపాడాలని కోరుతూ ప్రజాస్వామ్య బద్ధంగా బయట సమాజంలోని ప్రజలు ప్రజాస్వామికవాదులు, రచయితలు, జర్నలిస్టులు, మేధావులనుండి వస్తున్న ప్రశ్నను నిరసనను కూడా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అర్బన్ నక్సల్ అనే ముద్ర వేసి ఉపా కేసులు పెట్టి జైల్లలో బంధిస్తుంది ఇలా అన్నివిధాలా ప్రజలపై రకరకాలుగా దాడులకు పాల్పడ్డతూ ఇప్పుడు తన దోపిడీ పాలనను మరింత తీవ్రతరం చేస్తూ రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాల్సిన ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా చంపేస్తాం అంతం చేస్తామని మాట్లాడటం దుర్మార్గమైన చర్య అవుతుందని ఒక వైపు మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటించినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకుండా ఇంకా దాడులకు పాల్పడి చంపించడం సిగ్గుచేటని ఈ విషయమై ప్రజలు ప్రజాస్వామికవాదులు రచయితలు మేధావులు వ్యతిరేకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ జిల్లా కార్యదర్శి పంగ రవి, విరసం సభ్యులు పి చిన్నయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మైలారం సత్తయ్య, పిఎంసి అధ్యక్షులు సిరిపంగ శివలింగం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు శీలం స్వామి, ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎఐకేఎంఎస్ మామిడాల బిక్షపతి, సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాల్ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొంమడుగు నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాం

❍4 లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం

❍ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




**భువనగిరి టౌన్ , మే 6 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక తిరందాసు గోపి మీటింగ్ హాల్ లో జరిగిన సీఐటీయు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు హాజరై ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉదృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా,గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ,తుర్కపల్లి సురేందర్ ,సుబ్బురి సత్యనారాయణ,గడ్డం ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, పొట్ట యాదమ్మ, పుప్పాల గణేష్ ,పోతారాజు జహంగీర్, గంధమల్ల మాతయ్య, మంచాల మధు, బందెల బిక్షం , కూరెళ్ల నర్సింహ ,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను , ప్రిమియర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చెక్క రమేష్ ,కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేఖ నాయకులు నకిరేకంటి రాము,కూరెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఈనెల 10న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చంద్రుగొండ పర్యటన

**చంద్రుగొండ, మే 6(జనంసాక్షి):** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈనెల 10న చంద్రుగొండ మండల పర్యటన చేయనున్నారని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ తెలిపారు. మంగళవారం చంద్రుగొండ మండలం బెండలపాడు శివారు పోడు భూముల్లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈనెల 10న పోడుదారులకు 5 హెచ్పి మోటార్ సౌరఫలకలతో కూడిన బోర్లు లాంచనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమానికి సుమారు 5000 మంది రైతులు పోడుదారులు హాజరవుతారని తెలిపారు. చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో పోడు రైతులు 697 మందికి ఇందిరా జల సౌర వికాస్ పథకం ద్వారా బోర్లు డ్రిప్ అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమం ఇక్కడ నుంచే ప్రారంభమవుతుందన్నారు.

అదేవిధంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి పోడు పట్టాదారు రైతులకు ఇందిరా జల సౌర పథకాన్ని దఫా దఫాలుగా వర్తింపజేసే కార్యక్రమం అమలుచేసి గిరిజన పోడు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటూ పామాయిల్ ఇతరత్రా పంటలు వేసి ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సభా ప్రాంగణాన్ని ఆయన కలియతిరిగి అక్కడికి వచ్చిన ఐటీడీఏ పీవో రాహుల్ఇంధన వనరుల పునరుద్ధరణ మేనేజర్ అజయ్ కుమార్, ఎంపీడీవో బయ్యారపు అశోక్ తహసిల్దార్ సంధ్యారాణి ఎస్సై శివరామకృష్ణ విద్యుత్ శాఖ ఏఈ నరసింహారావు తదితర అధికారులతో ఈనెల 10న జరగనున్న ఇందిరా జల సౌర వికాస పథకం తో పాటు బహిరంగ సభను విజయవంతం అయ్యేవిధంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోజ్య నాయక్ ,నల్లమోతు వెంకటరమణ, ఫజల్ భక్ష్, బొర్రా సురేష్, తుమ్మలపల్లి సురేష్ ,సుంద్రు విజయ్, భోగిన బోయిన కోటేశ్వరరావు ,సంక శంకర్ ,బుంగ శ్రీను ,చిట్టెం శెట్టి మహేష్, చాపల మడుగు లక్ష్మణ్, మల్లం కృష్ణయ్య, రాములు ,ఇమ్రాన్ ,వసీం, కడియాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రాజ్యంగ వ్యవస్థ కాపాడుకోవాలి..

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ, ఏప్రిల్ 2 జనంసాక్షి:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపుమేరకు అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతగిరి మండలం బొజ్జ గూడెం తండా, పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, అమీనా బాద్, మొగలాయికోట, పాలారం, క్రిష్టపురం గ్రామాలలో జై బాపు –జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చుడానికి ప్రయత్నం చేస్తూ, మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరూ కి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ని ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ మరో వైపు ప్రతీ రోజు ,బడుగు, బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులు నిరసిస్తూ, రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ఈ యాత్ర చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రజల హక్కులను, ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటం మరియు రాజ్యాంగాన్ని రక్షించడం లక్ష్యమే కాంగ్రెస్ పార్టీహింస లేని శాంతియుత విప్లవం భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,ఉపాధ్యక్షులు చిలకమూడి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు డేగా కొండయ్య,మాజీ వైస్ ఎంపీపీ రామ,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామకోటయ్య,ధారావత్ సైదులు,బాబు,వేణు,మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు, కోటేశ్వరరావు,జ్ఞానేందర్ రెడ్డి,మరియు నాగేందర్ రెడ్డి,నరేష్,విక్రమ్,చందర్రావు,నాగేశ్వరరావు,అశోక్,విక్రమ్,బాలకృష్ణ టి.శ్రీను, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన బి.నాగలక్ష్మి

■ అభివృద్ధి పనులను పరిశీలించిన కార్యనిర్వాహణ అధికారి ■ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి స్థల పరిశీలన..





**మణుగూరు, మే 06 (జనం సాక్షి):** మణుగూరు మండలం లో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి బి నాగ లక్ష్మి అధికారికంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం లో పలు ముఖ్యమైన ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాల అమలు గురించి ఎంపీడీవో శ్రీనివాసరావు ను అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల జీవన్ మిషన్ జల భాగీరథి పథకాల వాటి నిర్మాణ నాణ్యత, ఉపయోగము పై అధికారులతో చర్చించారు.అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ అమలు భాగంగా మంజూరైన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్ర ఏర్పాటుకు సంబంధించి, తీర్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని భూమిని పరిశీలించారు. కేంద్రం స్థాపనకు అనుకూలత పై సంబంధిత శాఖలతో సమీక్షించారు.అదే సమయంలో గ్రామ పరిధిలో ఉన్న నర్సరీ ని కూడా వారు పరిశీలించారు. మొక్కల సంరక్షణ, అందుబాటులో ఉన్న వనరులు, గ్రామ హితానికి అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై వారు అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మేకల ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీవో (ఇజియాస్), రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ తో అమాయకులు బలి





**మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలి..**

**బండి సంజయ్ మాటలు ఉప సంహరించుకోవాలి..**

**మే 12న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి..**

మణుగూరు, మే 06 (జనం సాక్షి): కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతమొందించేందుకు చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలని అఖిలపక్ష పార్టీల సమావేశం డిమాండ్ చేశాయి. మంగళవారం వేణు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేయాలని ముందుగా నక్సలైట్లను అంతమంచి ఆ తర్వాత కమ్యూనిస్టులు పార్టీ లేకుండా చెయ్యాలనే దుర్మార్గం చర్యని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని ఆపరేషన్ కగార్ ను వెనక్కి తీసుకోబోమని మాట్లాడడం వికృత చర్య అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలా మాట్లాడడం దుర్మార్గమని అన్నారు. ప్రస్తుత పినపాక నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు లు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను హత్యలు చేస్తా ఉంటే మాట్లాడకపోవడం విచారకరమన్నారు. కేంద్ర బలగాలు దేశ రక్షణ కోసం పనిచేయాల్సిన వారిని స్వలాభం కోసం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులను ఆదివాసీలను అంతమొందించటం కోసం ఉపయోగించడం దారుణమైన చర్యగా భావిస్తున్నారు. 25 వేల మంది కేంద్ర బలగాలను కర్రె గుట్టలో దించి సుమారు 400 మంది అమాయకులను చంపేశారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని మే 12న అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా శాంతి ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. కావున ప్రజాస్వామ్యవాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏనుగు చంద్రం, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) జిల్లా నాయకులు రూపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సువర్ణపాక నాగేశ్వరరావు. ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ వజ్రా జ్యోతి బస్ ఆదివాసి సేన జిల్లా నాయకులు ఎండి , ఇమామ్, సిరాజ్ , నూరుద్దీన్ ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు, స రెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సత్తుపల్లి సాంబశివరావు సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, జక్కుల రాంబాబు మణుగూరు డివిజన్ కార్యదర్శి, కొమరం గణేష్ రైతుకులి సంఘం జిల్లా కార్యదర్శి గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సం రామకృష్ణ , కోడిశాల రాములు , నైనారపు నాగేశ్వరరావు , వేల్పుల నరేష్ రాయల బిక్షం, ఎడారి రమేష్ జిల్లా సమితి సభ్యులు ఎస్.కె సర్వర్, పత్తిపాటి నాగేశ్వరరావు ,గడ్డం మానో హర చారి ,వేల్పుల మల్లికార్జున్ వంగర సతీష్ , పాండవుల బిక్షం, తోట రమేష్ సిపిఐ సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సమితి సభ్యులు ,మండల కార్యదర్శిలు, ప్రజాసంఘాల బాధ్యులు ,కుల సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

**మణుగూరు, మే 06 (జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం క్యాంప్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం పాయం మాట్లాడుతూ... ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు ప్రత్యేక కృతజతలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో నృత్యం చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం లో ఉన్న వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.








## మీడియా కాంగ్రెస్ ప్రతినిధిగా ఫజల్ భక్ష్

**చంద్రుగొండ, మే 6( జనంసాక్షి):**
చంద్రుగొండ మండల ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా కాంగ్రెస్ ప్రతినిధిగా ఫజల్ బక్షును అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ నియమించారు. యువకుడు ఉత్సాహవంతుడు కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న ఫజల్ భక్ష్ నియామకంతో మండల కాంగ్రెస్ నాయకులు అతన్ని అభినందించారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే జారే దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## శ్రమ శక్తి అవార్డు గ్రహీత గొనె రామారావు కి సన్మానం..



**బూర్గంపహాడ్ మే 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఇటీవల కార్మిక శాఖ తరపున ప్రతిష్టమైన శ్రమశక్తి అవార్డు అందుకున్న గొనె రామారావు ను మంగళవారం ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు, ఇతర అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టి సి. పి ఎస్ పి డి యూనిట్ హెచ్ ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్ కార్యక్రమ్మానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ శక్తి అవార్డు గ్రహీత గోనె రామారావు కి యాజమాన్యం తరపున ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. వారి సేవలను గుర్తించి చిన్న వయసులోనే శ్రమ శక్తి అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం తరుపున జిఎం రాంబాబు, హెచ్ ఆర్ రామారావు, మురళి, ఐ ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు గొనె రామారావు, టి ఎన్ టి యు సి అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, కార్యదర్శి జి ఆర్ కె రెడ్డి, బి ఆర్ టి యు అధ్యక్షులు శంకర్ రెడ్డి, ఏఐటియుసి అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, సిఐటియు వెంకటేశ్వర్లు, బి ఎం ఎస్ రెడ్డి, కార్మిక నాయకులు మేకల నర్సింహారావు, అబ్దుల్ సలీం, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధు మహారాజ్, సాబీర్, వెంకట రమణ, వినోద్, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా నివసిస్తున్న వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపాలి

### తహసిల్దార్ ముజాహిద్ కు వినతి పత్రం అందజేత

**బూర్గంపహాడ్ మే 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్, రోహింగా ముస్లిం వారిని గుర్తించి వెంటనే వారి స్వదేశాలకు పంపించాల్సిందిగా భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున కోరుతూ.. మంగళవారం స్థానిక తహసిల్దార్ ముజాహిద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు ఈరోజు బూర్గంపాడు మండల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీరక సాయిశ్రీను, గుగులోత్ బాలు నాయక్, సీనియర్ నాయకులు ఏనుగు వెంకట రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారామ్ నాయక్, జిల్లా కౌన్సిల్ మేంబర్ చుక్కపల్లి బాలాజీ, జిల్లా నాయకులు కేసాగని శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్య వెంకట్, మాజీ మండల అధ్యక్షులు గడ్డం సతీష్, మండల నాయకులు మేకల రామారావు, కోడెబోయిన రవి పటేల్, దోమల రమేష్, యువ మోర్చా నాయకులు అంగోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్లగూడెం గ్రామంలో విద్యుత్ భద్రత వారోత్సవాలు

**కల్లూరు మే 06 (జనంసాక్షి)** సత్తుపల్లి డివిజన్ లోని పెనుబల్లి , తల్లాడ సబ్ డివిజన్ పరిధిలో గల విద్యుత్ కార్మికులకు విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం రైతు వేదిక నందు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అవలంబించవలసిన విద్యుత్ భద్రతా సూచనలు సత్తుపల్లి రీజినల్ ఇంజనీర్ రాములు వివరించడం జరిగినది. విద్యుత్ ప్రమాదాల నివారణకు విద్యుత్ కార్మికుల చే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ ఏడిఈ సతీష్, ఏ ఈ లు ఉమాకాంత్, ప్రసాద్, కృష్ణకాంత్, వెంకట్, రామి రెడ్డి, రవితేజ, భుజేంద్ర కుమార్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పుట్టినరోజు సంబరాలు సంబరాన్ని అంటాయి. ఎమ్మెల్యే పాయం కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపేందుకు బూర్గంపహాడ్ మండల కేంద్రం నుండి వందలాదిగా అభిమానులు కదలి వెళ్లారు.అభిమాన నాయకులు పాయం జన్మదినం సందర్భంగా క్యాంపు కార్యాలయం వేదికగా బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన శ్రేణులు వందలాదిమంది అభిమానుల నేతృత్వంలో కేక్ కటింగ్ చేయించి శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు.

# 16న కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

### సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్




**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలు ముఖ్యంగా ఇళ్ల స్థలాల సమస్య, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 16 వ తారీఖున లబ్ధిదారులతో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం తెలిపారు. మంగళవారం సిపిఐ(ఎం)ఖానాపురం హవేలి మండల జనరల్ బాడీ సమావేశం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన స్థానిక సత్తెనపల్లి రామకృష్ణ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమన్వయ లోపంతో అనేక సమస్యలు దీర్ఘకాలికంగా తిష్ట వేశాయని అన్నారు. చాలామంది పేదలు ఉపాధి కోసం ఖమ్మం పట్టణంలో నివాసం ఉంటూ అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ ఉపాధి దొరకక చాలిచాలని వేతనాలతో ఇంటి అద్దెలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని వారందరికీ తక్షణమే ఖమ్మం పట్టణంలో ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని అధికారులకు వ్యక్తిగత దరఖాస్తుల ద్వారా మే 16న విన్నవిస్తామని తెలిపారు. అలాగే ఖమ్మం పట్టణంలో ఉన్న అనేక సమస్యలు డ్రైనేజీ, రోడ్లు, వంతెనలు నిర్మించాలని అందుకోసం అవసరమైన నిధులు కేటాయించాలని కార్పొరేషన్ అధికారుల పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలీ పరిధిలో స్మశాన వాటిక సమస్యలు, ఎన్ ఎస్ పీ కెనాల్ పై యుపిహెచ్ కాలనీ వద్ద టేకులపల్లి డబుల్ బెడ్రూమ్స్ వద్ద వంతెనలు, రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే 16న జరిగే కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వ్యక్తిగత దరఖాస్తులు తీసుకుని ధర్నాకుహాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి కత్తుల అమరావతి, గాలి వెంకటా ద్రి, మండల కమిటీ సభ్యులు గాలి అంజయ్య, చారు ప్రసాద్, తాళ్లపూడి మంగమ్మ, సత్తెనపల్లి శ్రీను, తిప్పర్తి నరసింహారావు, జట్ల ఆనందరావు, గొర్రె ముచ్చు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వంరావు, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, సత్యనారాయణ,వైవినారాయణరావు,పున్నారావు,సరస్వతి, విజయ, మురళి,హనుమంతరావుతదితరులు పాల్గొన్నారు.